
## సాగర్ లో పర్యాటకుల సందడి



**నాగార్జునసాగర్ జులై 16 మనం న్యూస్ ):** రెండు రోజులు సెలవులు కావడంతో ఆహ్లాదకరమైన వాతావరణంలో సేద తీరెందుకు ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జునసాగర్ లో ఆదివారం పర్యాటకుల సందడి నెలకొంది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల నుంచి పర్యాటకులు సాగర్ అందాలను తిలకించడానికి వచ్చా రు. తెలంగాణ టూరిజం శాఖ ఆధ్వర్యంలో హిల్‌కాలనీ విజయవిహార్ అతిథి గృహం వెనక ఉన్న నూతన లాంచీ స్టేషన నుంచి జలాశయం మధ్యలో ఉన్న నాగార్జునకొండకు వెళ్లేందుకు పర్యాటకులు ఆసక్తి కనబర్చారు. రెండు రోజులు సెలవులు, అందులో ఆదివారం కావడంతో విద్యార్థులు,పర్యాటకులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. లాంచీలో నాగార్జునకొండకు వెళ్లి అక్కడి మ్యూజియంలోని విశేషాలు, బుద్ధుని అవశేషాలు, మాన్యుమెంట్స్ తదితర ప్రాంతాలను సందర్శించారు. అక్కడినుంచి సాయంత్రం వేళలో ఎత్తిపోతల, బుద్ధవనం తదితర ప్రాంతాలను సందర్శించారు.


# మనం
## నల్లగొండ
### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం । 17 । జులై । 2023 । పేజీలు : 6


# జిల్లా పరిషత్‌పాఠశాలలో కళావేదికను ప్రారంచిన మంత్రి





**పెన్‌పహాడ్ జూలై 16 మనం న్యూస్ః** నాగరిక సమాజానికి విద్యనే గీటురాయి అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని అనాజీపురం గ్రామంలో కందుకూరి లక్ష్మమ్మ, పుల్లరెడ్డి కూమారుడు నిర్మాల ప్రతాప్‌రెడ్డి మేనల్లుడు మలిగిరెడ్డి సుధాఅర్జున్‌రెడ్డిలు మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూపోందించిన కళావేధికను మంత్రి స్వయంగా ప్రారంభించారు. అనంతరం లక్ష్మమ్మ పుల్లారెడ్డి విగ్రహాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... చీకటిని ప్రారద్రోలి వెలుగును అందించిన చందంగానే విద్య మనిషి జీవితంలో వెలుగులు నింపుతుందని తెలిపారు. వర్ణ వ్యవస్థ కుల వ్యవస్థ వంటి నిచ్చెన మెట్లతో భారత దేశంలో ప్రజలను విద్యకు దూరం చేశారన్నారు. దీనిఫలితమే మనుషుల మధ్య అంతరాలు పెరిగి దేశంమీదకు శత్రు దేశాలు దండయాత్రలతో ఆక్రమించుకుని దేశాన్ని వందల ఏళ్లు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, మామిడి అంజయ్య,సునిత, ఒంటెద్దు నర్సింహరెడ్డి తదితరులు పాల్గోన్నారు.

### స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలిఃమంత్రి

అవయవదానం కోసం స్పందన స్వచ్ఛంద సంస్థ చేసిన కృషి ఎంతో అభినందనీయమని, ప్రజలకు అవయవధానం గురించి అవగాహన కల్పించి అందుకు వారిని ఒప్పించిన వనమా వెంకట్రామయ్య గుప్తా, గుండా వెంకటప్పయ్య గుప్తాలు ప్రతి ఒక్కరికి ఆదర్శమని మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో స్పందన సేవా స్వచ్ఛంద సంస్థ ఏర్పాటు చేసిన స్మారక సభకు మంత్రి పాల్గోని మాట్లాడారు. బాల్‌భవన్ ఏర్పాటులో వెంకట్రామయ్య పాత్ర విస్మరించలేనిదని, అదేవిధంగా అవయవధానం అవగాహన కార్యక్రమానికి వెంకటప్పయ్య తనకున్న అంగవైకాల్యాన్ని లెక్క చేయకుండా చేసిన సేవా ఎంతో విలువైనదని వీరు చేసిన సేవకు గుర్తుగా విగ్రహాల ఏర్పాటు, ప్రధాన కూడళ్లకు వారి పేర్లను పెట్టనున్నట్లు పేర్కోన్నారు. అదేవిధంగా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేసేందుకు, ప్రజలకు అవగాహన కల్గించేవిధంగా స్వచ్ఛంద సంస్థలు ముందుకురావాలన్నారు.

## సెంచరీకి చేరువలో పల్లె పల్లెకి వైద్యం



**భువనగిరి, జూలై 16 (మనం న్యూస్):** సెంచరీకి చేరువలో ఉండగా మరో ప్రత్యేక గుర్తింపు సాధించింది పల్లె పల్లెకి వైద్యం. భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పల్లె పల్లెకి వైద్యం కార్యక్రమంలో భాగంగా దాతర్ పల్లి గ్రామం నందు ఆదివారం నిర్వహించిన 98వ ఉచిత వైద్య శిబిరము నందు హైదరాబాద్ కు చెందిన ఎన్టీఆర్ ట్రస్ట్ వారు మరియు ట్రస్ట్ మెంబర్స్ సత్యనారాయణ, కోట విజయ్ వారి సతీమణి తేజస్విని, కుమార్తె సంజన కూడా భాగస్వామ్యులు అయ్యారు. సంజన యుఎస్ఎలో డాక్టర్ చదువుతున్న నేపథ్యంలో వారు హాలిడేస్ కి ఇక్కడకు వచ్చి ఈ సమయంలో ఇక్కడ ప్రజలకు సేవ చేయాలని ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కావడం చాలా సంతోషకరమని వారి సేవా దృక్పదంను మనమందరం కూడా అభినందించాలి అని డాక్టర్ రాజ్ కుమార్ పేర్కొన్నారు. ఆర్కే హాస్పిటల్ మరియు చావా ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ ఉచిత వైద్య శిబిరాలను గురించి తెలుసుకున్న ఎన్టీఆర్ ట్రస్ట్ నిర్వాహకులు ఈ కార్యక్రమం నందు తాము కూడా భాగస్వామ్యం కావాలని అనుకుంటున్నామని ఆస్పత్రి అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ ను కోరగా ఈ 98వ ఉచిత వైద్య శిబిరం నందు వారిని కూడా భాగస్వామ్యులుగా చేసుకుని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఉచిత వైద్య శిబిరమునకు ముఖ్యఅతిథిగా స్థానిక ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చావా అశ్లేష, గ్రామ సర్పంచ్ బైరగాని చిన్న పుల్లయ్య, ఉపసర్పంచ్ కార్నే మల్లేష్, ఎంపీటీసీ కార్నే ఐలయ్య, జడ్పిటిసి తోటకూర అనురాధ బీరయ్య , ఎంపీపీ భూక్య సుశీల నరేందర్ నాయక్ మరియు ఎన్టీఆర్ ట్రస్ట్ సభ్యులు, ఆసుపత్రి సిబ్బంది, గ్రామ ప్రజలు హాజరయ్యారు. ఈ వైద్య శిబిరం నందు 150 మందికి పైగా గ్రామ ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేశారు.

## కార్పోరేట్ విద్యాసంస్థలకు కొమ్ముగాస్తున్న డీఈవో, ఏడీ శైలజను సస్పెండ్ చేయాలి



**తిరుమలగిరి, జూలై16(మనం న్యూస్)ః** ప్రభుత్వ నిబంధనకు విరుద్ధంగా అక్రమంగా పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న శ్రీచైతన్య పాఠశాలను సీజ్ చేయాలని కలెక్టర్‌కి పిర్యాదు చేసి 6రోజులు గడుస్తున్న పాఠశాలలు సీజ్ చేయని డీఈఓ, ఏడీలను సస్పెండ్ చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశించిన శ్రీచైతన్య పాఠవాలలపై డీఈవో, ఏడీలు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. అర్హత లేని ఉపాధ్యాయులతో తరగతులు నిర్వహిస్తున్నారని జిల్లా విద్యాశాఖ అధికారులు పర్యవేక్షణ లోపం వల్ల ప్రైవేట్ కార్పోరేట్ విద్యా సంస్థల దందా నడుస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా సహాయ కార్యదర్శి జక్కుల సుధాకర్, షేక్ నసీరుద్దిన్, నేర్తి మహేష్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న గ్రామపంచాయితీ కార్మికుల రిలేనిరాహార దీక్షలు

**హుజూర్‌నగర్,జూలై16,మనంన్యూస్:** గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని గ్రామపంచాయితీ కార్మికుల సంఘం నాయకులు అన్నారు. హుజూర్‌నగర్ పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న దీక్షలు ఆదివారంకు 11వ రోజుకు చేరాయి. ఈ దీక్షలలో జీపీ కార్మికులు నిరసన వ్యక్తం చేసి మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను దేవుళ్ళుగా కొనియాడిన ప్రభుత్వం ప్రస్తుతం గ్రామపంచాయితీ కార్మికులపై పని భారం పెంచుతూ కనీస వేతనం అమలు చేయడం లేదన్నారు. తక్షణమే పట్టణ ప్రజలకు అనుగుణంగా కార్మికులన్ని నియమించాలని, పెండింగ్ బిల్లులకు తక్షణమే నిధులు కేటాయించి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయితీ కార్మికులు అస్సాన్‌మియా, వెంకట్‌రెడ్డి, వీరస్వామి, మరియమ్మ, కొప్పుల, లాజర్, కనకయ్య, మట్టయ్య, మేరమ్మ, రవి, సునీల్, సత్యనారాయణ, పుల్లయ్య, నాగరాజు, సైదులు, రంగారెడ్డి, పున్నయ్య, సైదులు, శ్రీను, నాగమణి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, నవీన్, సైదులు, రామయ్య, మరియమ్మ, కాటయ్య, రవి, రామారావు, శ్రీనివాస్‌రెడ్డి, శాంతయ్య, నాగేశ్వర్ రావు, భూపాల్, రత్నం, రాములు, ఇందిరమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**గరిడేపల్లిలో...** మండల కేంద్రంలో గ్రామపంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గ్రామపంచాయితీ సీఐటీయూ నాయకులు ఎస్‌కే. యాకూబ్ మాట్లాడుతూ.... గ్రామపంచాయితీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కార్మికులకు రూ. 26వేలు కనీస వేతనం ఇవ్వాలని, ప్రమాధభీమా రూ. 10లక్షలు ఇవ్వాలని, జీవో నెంబర్ 51ను రద్దు చేయాలని, కార్మికుడు చినపోతే కుటుంబంలో ఒక రికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు గోపగారి సత్యం, రమేష్, సైదులు, జానయ్య, ఇసాక్, మౌలానా, గోపి, లింగమ్మ, కనకమ్మ, నాగమణి, నాగేంద్ర, వెంక న్న, నర్సిరెడ్డి, గోపయ్య, ముత్తయ్య, సైదులు, నర్సింహ తదితరులు పాల్గొన్నారు.






# బోనమెత్తిన ఆడపడుచులు

## ....సందడి వాతావరణంగా మారిన హైదరాబాద్



**చింతపల్లి జూలై 16(మనం న్యూస్):** చింతపల్లి మండలం వెంకటేశ్వరనగర్(మాల్) జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లోని 2002 పదవ తరగతి చెందిన విద్యార్థులు ఆర్.స్వరూప, నవనీత హైదరాబాద్‌లో బోనాల పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం భోనమెత్తారు. ఈ సందర్భంగా పట్టణ పురవీధుల గుండా డప్పు వాయిధ్యాల మధ్య నృత్యాలు చేస్తూ...అబ్బురపరిచారు. దీంతో హైదరాబాద్‌లో సందడి వాతావరణం నెలకొంది.

# ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం ప్రారంభం




**సూర్యాపేట టౌన్ జూలై 16 మనం న్యూస్:** మహిళలు స్వశక్తితో రాణించాలని, లయన్స్ క్లబ్ ఆఫ్ స్పూర్తి అధ్యక్షురాలు బీరవోలు హైమావతి, 45వ వార్డు కౌన్సిలర్ గండూరి పావనిలు అన్నారు. ఆదివారం పట్టణంలోని 45వ వార్డులో గండూరి జానకమ్మ వాటర్‌ప్లాంట్ సమీపంలో కౌన్సిలర్ ఆధ్వర్యంలో ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రార ంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... మహిళలు ఇంటికే పరిమితం కాకుండా రాజకీయంగా, సేవారంగంలో ముందుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ స్పూర్తి జోన్ చైర్మన్ ఆదుర్తి రమేష్ చంద్ర, బిఆర్‌ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్, క్లబ్ సభ్యులు కవిత, విజయలక్ష్మీ, కోటేశ్వరీ, దూలం నగేష్, వెంకట లక్ష్మీ, ఆండాళ్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఐక్యతతో హక్కులు సాధిద్దాం

జాజిరెడ్డిగూడెం, జూలై16(మనం న్యూస్): ముదిరాలజులందరూ ఐక్యతతో ఉండి హక్కులను సాధిద్దామని రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి సినేటి శ్రీనివాస్‌ముదిరాజ్ అన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాటా ్లడుతూ ముదిరాజ్ సంక్షేమ సమితి తెలంగాణ సభ్యులు సమాజంలో ముదిరాజల్‌పై జరుగు తున్నటువంటి అనచివేత జాతి వెనుకబాటు అంశాలను సామాజిక కోణంలో ఆలోచించి ప్రతి ముదిరాజ్ బిడ్డ అవగాహనతో ముందు కు రావాల్సిన అవసరం ఉందన్నారు. ముదిరాజ్‌లకు బీసీ–ఎ రిజర్వేషన్ జీవో నెం15ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వెంపటిలో ఘనంగా బోనాలు



**తుంగతుర్తి జూలై 16 మనం న్యూస్:**

మండల పరిధిలోని వెంపటి గ్రామంలో ఆదివారం బోనాల వేడుకలు ప్రజలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఉన్న బట్టుగూడ ముత్యాలమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆషాడమాస చివరివారం కావడంతో గ్రామ దేవతకు ఇంటికొక బోనం చొప్పున మహిళలు తీసుకువచ్చి ఒకే చోట కలిసి పూనకాలు, బాజా భజంత్రిలతో ఊరేగింపుగా అమ్మవారి దేవాలయానికి చేరుకుని నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ పద్మ మాట్లాడుతూ....ఏలాంటి రోగాలు రాకుండా అమ్మవారు చూడాలని, పాడి పంటలు పశు పక్షాదులు, పిల్లా పాపలు చల్లంగుండాలని ప్రజలంతా సుఖ సంతోషాలతో గడపాలని అమ్మవారికి బోనం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి వీరస్వామి, నాయకులు వెంకన్న, లక్ష్మమ్మ, నాగయ్య, సాయిలు, నవీన్, నర్సయ్య, అంజయ్య, ప్రవీణ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# మోటర్ రంగంలో సమస్యలు పరిష్కరించాలి



**సూర్యాపేట టౌన్,జూలై 16 మనం న్యూస్:** ఆటో డ్రైవర్లు, మోటర్ రంగంలో ఉన్న సూమారు 10 లక్షల మంది కార్మికుల సమస్యలను పరిష్కరించాలని తెలంగాణ ప్రగతి శీల ఆటో, మోటర్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిరణ్ డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్‌లో ఆ సంఘం జిల్లా జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అనునిత్యం గ్రామాల నుండి పట్టణాలకు, పట్టణాలనుండి ప్రయాణికులను, సరుకులను రవాణా చేస్తున్న ఆటో డ్రైవర్లకు సంక్షేమం, రక్షణ చట్టాలను తేవాలని, ప్రభుత్వ పథకాలు ఆటో డ్రైవర్లకు, మోటారు రంగంలో ఉన్నవారికి వర్తింపజేయాలని, ఆటో డ్రైవర్లు ప్రమాదశాత్తు మృతి చెందితే, మృతుని కుటుంబానికి సంక్షేమం చట్ట పరంగా రావాలన్నారు. ప్రతి ఒక్క డ్రైవర్‌కు ఇన్సూరేన్స్ చేయాలని, మోటారు రంగంలోఉన్న వారి కుంటుంబాలకు విద్య, వైద్యం సధుపాయాలను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్ ) ప్రజా పంథా జిల్లా కార్యదర్శి శివకూమార్, రాంజీ, ఆటోయూనియన్ జిల్లా కన్వీనర్ గోగుల వీరబాబు, కొత్తపల్లి రేణుక, పాల్గోన్నారు.

# తెలంగాణలో మళ్ళీ అధికారం బీఆర్ఎస్ పార్టీ దే

**– అభివృద్ధి చూసే బీఆర్ఎస్ పార్టీలో చేరికలు**
**– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి**

**మేళ్ళచెర్వు,జూలై16,మనంన్యూస్:** తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నుండి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని పార్టీలో చేరిన వారికి తగిన ప్రాధాన్యత కల్పిస్తామని తెలంగాణరాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ నుండి మేళ్ళచెర్వు గ్రామానికి చెందిన వడ్డెర,విశ్వబ్రహ్మణ, కమ్మ కులాల నుండి 100 కుటుంబాలు ఆదివారం సర్పంచ్ శంకర్‌రెడ్డి, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారిని సాధరంగా ఆహ్వానించి పార్టీ కండువాలు కప్పిన అనంతరం ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి మాట్లాడుతూ... మేళ్ళచెర్వు మండలంలోని ప్రతిగ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ చారిత్రక స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయానికి రాష్ట్ర స్థాయిలో క్యాతిని తెచ్చానన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గతంలో ఏ నాయకుడు చేపట్టని విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు చేపడుతూ అన్ని రంగాల్లో అభివృద్ధి పనులు చేపడుతున్న తరుణంలో ఇతర పార్టీల నాయకులు బీఆర్ఎస్‌లో చేరడం ఆహ్వానిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం: మేడిపల్లి వేణు




**జాజిరెడ్డిగూడెం, జూలై16(మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని తెలంగాణ సాంస్క ృతిక సారధి జిల్లా టీం లీడర్ మేడిపల్లి వేణు అన్నారు. జాజిరెడ్డిగూడెం మండలం బొల్లంపల్లి గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మాకంగా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు, హరితహారం, సీజనల్ వ్యాధులపై ప్రజలకు కళాబృందంచే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ గ్రామాన నిర్వహించే తెలంగాణకు హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రతి ఒక్కరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో కళాకారులు వెన్నెల నాగరాజు, గడ్డం ఉదయ్, పాలకుర్తి శ్రీకాంత్, పాక ఉపేందర్, పల్లెల రాము, లక్ష్మణ్, మంజుల, నాగలక్ష్మి, శిరీష, ప్రియాంక, గ్రామస్థులు పాల్గొన్నారు.

నల్లగొండ | www.manamnews.com | epaper.manamnews.com | సోమవారం | నల్లగొండ | 17 07 2023 | Follow : @Manamnews | మనం | 3

## సమస్యలు వింటూ నేనున్నానని భరోసా ఇస్తూ సాగిన అంజన్న మూడవ రోజు పాదయాత్ర

- అడుగడుగున నీరాజనం
- కోదాడ కాబోయే ఎమ్మెల్యే అంజి యాదవ్ అంటూ అభిమానులు నినాదాలు
- అంజన్న రాకతో ఘనంగా యువత స్వాగతం



**అనంతగిరి,జులై 16 మనం న్యూస్:** నియోజకవర్గ వ్యాప్తంగా తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు డాక్టర్ అంజి యాదవ్ చేపట్టిన మన ఊరుకు,మన వాడకు,మన గడపకు పాదయాత్ర మూడవ రోజు అనంతగిరి,అమీనాబాద్, రంగయ్య గూడెం గ్రామాల మీదగా విజయవంతంగా సాగింది. అంజి యాదవ్ తన పాదయాత్రలో మహిళలు,యువత, వృద్ధులను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతుందని మీలాంటి నాయకులు ఎమ్మెల్యేగా రావాలని యువత స్వాగతం పలికారు.పెరిగిన ధరలతో సామాన్యులు బ్రతికే పరిస్థితి లేదంటూ మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామాల్లో నెలకొన్న పరిస్థితులపై గ్రామాల ప్రజలను, వ్యాపారస్తులను కలిసి వారి సమస్యలను యువనేత తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అంజి యాదవ్ మాట్లాడుతూ మీ అందరి ఆశీర్వాదాలతో యువనేతగా,బిసి బిడ్డగా రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారీలో ఉంటానని ఎమ్మెల్యేగా గెలిచి నియోజకవర్గ ప్రజల సమస్యల భాధ్యతగా పని చేస్తానని హామీ ఇచ్చారు. మూడు రోజులుగా సాగుతున్న పాదయాత్రలో గ్రామాల్లో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొన్నట్టు గుర్తించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి,స్థానిక ఎమ్మెల్యేకు అధికారం,పదవులపై ఉన్న వ్యామోహం ప్రజా సమస్యలపై లేకపోవడం బాధాకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా బూర



**వలిగొండ, జులై 16 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో ఆదివారం బివిఎన్ వైఎస్ సభ్యులు అంతటి వినయ్ కుమార్ శ్రీ వెంకటేశ్వర టిఫిన్ సెంటర్ను ప్రారంభించారు. ఈ టిఫిన్ సెంటర్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా భువనగిరి మాజీ పార్లమెంటు సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి టిఫిన్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బిజెపి భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ లింగస్వామి, వలిగొండ బీజేపీ మండల అధ్యక్షులు సుధాకర్ గౌడ్, లక్ష్మీనారాయణ, సత్తయ్య, రిటైర్ ఆర్టీసీ డ్రైవర్ నాగయ్య, ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి రాజు గౌడ్, వార్డ్ మెంబర్ సంతోష్ కుమార్, రాములు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రచారం



**త్రిపురారం, జులై 16 మనం న్యూస్:** త్రిపురారం మండలం ఈ రోజు భారతీయ జనతా పార్టీ మండల నాయకులు పానుగోటి హరీష్ ఆధ్వర్యంలో త్రిపురారం మండలం,అంజన పల్లి గ్రామ పంచాయతీ పరిధిలో నరేంద్ర మోదీ గారి కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రచారం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమం లో పానుగోటి హరీష్ మాట్లాడుతూ మోదీ నాయకత్వంలో భారత్ అగ్ర దేశం గా రూపుదిద్దుకుంటున్నదని, ప్రపంచానికి నాయకత్వం వహించే వైపు గా దూసుకొని పోతున్నాదన్నారు. ఈ కార్యక్రమం లో సమర్థపు నర్సింహా, కొప్పు సోమయ్య,రామక్రిష్ణ,మెరుగు మహేష్ ,వల్లపు దాసు హుస్సేన్, చెదురుపల్లి శ్రీనివాస్,పద్మ రాము,మామిడి మహేష్, చిట్టిమాళ్ళ మహేష్,బోస్కా నాగరాజు ,ఇరుగు నాగరాజు,కుంచం గిరి,కుంచం శివ, సోమనబోయిన శివ,సింగం మహేష్, అంబటి మహేష్,బోగోజు కళ్యాణ్,సింగం ప్రవీణ్,అంబటి మహేష్,గంగుల బ్రహ్మ తేజ, తిరుమలేష్,తదితరులు పాల్గొన్నారు.

## రైతు దీక్షను జయప్రదం చేయాలి: చికిలం మెట్ల అశోక్

**చిట్యాల, జులై 16(మనం న్యూస్ ):** బీఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన లక్ష రూపాయల రుణమాఫీ హామీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ... భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో తేదీ:19-07-2023 బుధవారం రోజున నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు చేపట్టే రైతు దీక్షకు ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ రాష్ట్రప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి పాల్గొంటారు. కావున ఈ రైతు దీక్షకు నల్లగొండ జిల్లా నలుమూలల నుండి రైతులు, బిజెపి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి చికిలం మెట్ల అశోక్ ఒక ప్రకటన కోరారు.

## గుంతల రోడ్డుతో ఇబ్బందులు పడుతున్న ప్రయాణీకులు

- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు





**అడవిదేవులపల్లి, జులై 16,(మనం న్యూస్ ):** గత సంవత్సర కాలంగా రోడ్డుపైన నీరు పోవడంతో అడవిదేవులపల్లి– హాలియా ప్రధాన రహదారి గుంతలమయంగా మారిపోయింది. సంవత్సరకాలం నుంచి ఆరోడ్డుపై వెళ్లే ప్రయాణీకులు పలు రకాల ఇబ్బందులు పడుతున్నారు. చాలా మంది ప్రయాణీకులు గుంతల వద్ద పడడంతో గాయాలపాలయ్యారు. కొందరు మృతిచెందడం కూడా జరిగింది. అయినప్పటికీ అధికారులు కాని, ప్రజాప్రతినిధులు కాని పట్టించుకోవడం లేదు. రాత్రి సమయంలో ఈ రోడ్డుపై వెళ్లాలంటే ప్రయాణీకులు నానా అవస్థలు పడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకొని వెళ్తున్నామని ప్రయాణీకులు పేర్కొంటున్నారు. సమస్యను పరిష్కరించాలని పలుమార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి గుంతలమయంగా మారిన ప్రధాన రహదారిని మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో ఇష్టాగోష్టి కార్యక్రమం



**సూర్యాపేట టౌన్ జులై 16 మనం న్యూస్:** సూర్యాపేట నియోజకవర్గ పరిధిలోని దురాజ్‌పల్లి లింగమంతుల స్వామి దేవాస్థానం నందు ఉన్న మున్నూరుకాపు భవనంలో ఆదివారం బిజెపి ఆధ్వర్యంలో టిఫిన్ డబ్బా ఇష్టాగోష్టి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకి నేని వెంకటేశ్వర్రావు పాల్గొని మాట్లాడారు. భాజపాలోని నాయకులు, కార్యకర్తలు కలిసి ఒక చోటకు చేరుకుని మాట్లాడుకుంటు ఆహారాన్ని తీసుకోవడం ఎంతో సంతోషంగా ఉందని, ఇలాంటి కార్యక్రమాల ద్వారా నాయకులు, కార్యకర్తల మధ్య ఆత్మీయత ఏర్పడి స్నేహపూర్వక వాతవరణం ఏర్పడుతుందన్నారు.

## 11వ రోజుకు చేరిన పంచాయితీ కార్మికుల సమ్మె




**తిరుమలగిరి జూలై 16 మనం న్యూస్:** గ్రామ పంచాయితీలో పని చేస్తున్న సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని నిర్వహిస్తున్న సమ్మె ఆదివారం నాటికి 11వ రోజుకు చేరుకుంది. తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి తమకు పేస్కేల్ ఇవ్వాలని డిమాండ్ చేస్తు సమ్మెను మరింత ముందుకు తీసుకెళ్ళి కార్యాచరణ చేపడతామని అన్నారు.

## ఏఐసీసీ తెలంగాణ ఇంచార్జ్ మాణిక్రావు ఠాక్రే ను కలిగిన డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి



**నల్గొండ– జులై 16 (మనం ప్రతినిధి ):** ఎసిసి తెలంగాణ ఇన్చార్జ్ మాణిక్రావు టాక్ రేఉ నల్గొండ జిల్లా డిసిసి అధికార ప్రతినిధి పాశం నరేష్ రెడ్డి ఆదివారం హైదరాబాదులో ఆయనను కలిశారు. ఈ సందర్భంగా నరేష్‌రెడ్డి మాట్లాడుతూ అందరి నాయకులను కలుపుకొని కార్యక్రమాలు నిర్వహిస్తూ పార్టీని బలోపేతం చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర మరియు మల్లు భట్టి విక్రమార్క చేపట్టిన పీపుల్స్ మార్చ్ పాదయాత్రతో క్షేత్రస్థాయిలో మార్పు మొదలైందని తెలిపారు. అదేవిధంగా న్యాయవాదులు మేధావులు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలను, తటస్థలను కూడా కాంగ్రెస్ పార్టీ వైపు ఆకర్షించే విధంగా దృష్టి పెట్టాలని కోరుతూ ఒక విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలో జరిగిన అవినీతి, అక్రమాలను బహిర్గతం చేయడానికి ప్రత్యేకమైన కార్యాచరణ చేపట్టాలని కోరారు.

## చెత్తను సేకరిస్తున్న సర్పంచ్



**తిరుమలగిరి, జూలై16(మనం న్యూస్):** తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామంలో సర్పంచ్ నెమరుగొమ్ముల శాతవాహనరావు స్వయంగా ట్రాక్టర్ తొలుతు ఆదివారం చెత్తను సేకరిస్తున్నారు. గ్రామ పంచాయతీ కార్మికులు సమ్మె చేస్తుండడంతో ప్రజలకు ఇబ్బంది కలగకుండా వార్డు నెంబర్లు చెత్తను ట్రాక్టర్ డబ్బాలో వేస్తుండగా సర్పంచ్ ట్రాక్టర్ నడుపుతూ గ్రామంలో వార్డులు తిరుగుతూ చెత్తను సేకరించారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా వార్డు నెంబర్లు సర్పంచ్ చేస్తున్న చెత్త సేకరణ పనులకు పలువురు అభినందనలు తెలుపుతున్నారు.

## మృతుడి కుటుంబానికి సంతాపం తెలియజేసిన చిరుమర్తి



**చిట్యాల, జులై 16(మనం న్యూస్ ):** చిట్యాల పట్టణ బీఆర్ ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు గంట శ్రీనివాస్ రెడ్డి తండ్రి గంట అనంత రెడ్డి భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన నకిరేకల్ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య. ఎమ్మెల్యే వెంట చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి, కౌన్సిలర్లు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యా వైద్యం ప్రభుత్వ రంగంలోకి తేవాలి

**జూలై 26 న మండలాలు,**
**ఆగష్టు 21 ఇందిరా పార్క్ వద్ద భారీ ధర్నాలు**
**ప్రజా సంఘాల రాష్ట్ర స్థాయి సమావేశంలో పిలుపు.**
**నాగార్జునసాగర్ లో విలేకరుల సమావేశంలో**
**యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి.**

**నాగార్జునసాగర్ జులై 16 మనం న్యూస్):**
ఎర్ర జెండాలు ఏకం కావాలి నీలి జెండాలు ఏకం కావాలి బహుజన రాజ్యాధికారం కోసం ఉద్యమించాలివిద్య, వైద్యం, ప్రభుత్వ రంగంలో కి తేవాలి. యంసిపిఐ(యు) రాష్ట్ర స్థాయి ఉమ్మడి సమావేశం సమావేశం అఖిలభారత రైతు సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ వసుకుల మట్టయ్య అధ్యక్షతన నాగార్జునసాగర్ విజయ్ విహార్ లో జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల లో సమావేశం నిర్ణయాలను యంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి వివరిస్తూ కేంద్రం లోని బిజెపి ప్రధాని నరేంద్ర మోడీ దేశం లో నెలకొన్న మణిపూర్ సమస్యను 2 నెలలు నుంచి పరిష్కారం చూపకుండా విదేశాల్లో పర్యటన చేస్తూ ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించారు అని అతి సున్నితమైన ఉమ్మడి పౌర స్మృతి (యుసిసి) ని తెరపైకి తెచ్చారు అని 2018 లోనే మొదటి లా కమిషన్ దీన్ని పూర్తిగా తిరస్కరించిన రాజ్యాంగంలో పొందుపరచిన లౌకిక, సామ్యవాద, సర్వసత్తాక ఫెడరల్ స్ఫూర్తిని దెబ్బ తీస్తుంది అని పూర్తిగా రాజ్యాంగ విరుద్ధంగా కేంద్రం లో బిజెపి మతోన్మాద కాషాయికరణ ఎజెండా తో పాలన చేస్తూ ఉన్నదని దీన్ని యంసిపిఐయు ప్రజా పోరాట వేదిక తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రంలోని బి ఆర్ యస్ కేసిఆర్ పాలన తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని డిల్లీ ప్రభుత్వం ముందు తాకట్టు పెట్టిందని తమ పాలనలో జరిగిన అవినీతి పై విచారణ కు సిద్దం కాక పోవటం, కేసిఆర్ కూతురు కవిత పై లిక్కర్ కుంభకోణం ఆరోపణలు రాగానే ఆ కేసు నుంచి ఎలా బయటపడాలి అనే విధంగా బిజెపి తో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారు అని ఇది గమనించకుండా రాష్ట్రంలో ప్రజా గొంతు గా నిలువాలసిన సిపిఐ, సిపిఐ యం పార్టీలు కేసీఆర్ తోక పట్టుకొని వేలాడుతున్న తీరు వామపక్ష సామాజిక శక్తులలో జుగుప్సాకరమైన విధంగా ఉందని ఇప్పటికైనా ఆ భ్రమల నుంచి సిపిఐ, సిపిఎం బయట పడాలని పిలుపు నిచ్చారు. ప్రజా సమస్యలను పరిష్కరించాలని విద్య, వైద్యం ప్రభుత్వ రంగంలో తెచ్చి ప్రైవేటు రంగాన్ని రద్దు చేయాలని రైతుల ఋణాన్ని ఏక కాలంలో రద్దు చేయాలని ఇంటి బంధు పథకం ద్వారా రూ10 లక్షలు ఇవ్వాలని, ఇంటి స్థలాలకు పట్టాలు ఇవ్వాలని, నిరుద్యోగ భృతి ఇవ్వాలని, ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించాలని, చట్ట సభల్లో మహిళకు 50'/, రిజర్వేషన్ ఇవ్వాలని, ఉపాధి హామీ పథకం కు గ్యారంటీ కల్పించాలని పని దినాలు పెంచి రోజు వేతనం 600రూపాయలు ఇవ్వాలని, మైదాన గిరిజన రిజర్వేషన్ పెంచాలని, పోడు రైతుల కు పట్టాలు ఇవ్వాలని ఈ సమావేశం తీర్మానించింది అని మొత్తం ప్రజా సంఘాలు అన్ని కలిసి ప్రజా సంఘాల పోరాట వేదిక గా ఏర్పడ్డాయి అని ఈ వేదిక ద్వారా జూలై 26 న మండల తహసీల్దార్ ఆఫీస్ ల ముందు, ఆగష్టు 21 న ఇందిరాపార్క్ వద్ద పెద్ద ఎత్తున ధర్నాలు చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో ప్రజా సంఘాల పోరాట వేదిక నాయకులు పెద్దారపు రమేష్, గోనె కుమారస్వామి, కుంభం సుకన్య, వనం సుధాకర్, వడ్తియ తుకారాం నాయక్, మైదం శెట్టి రమేష్, నర్రా ప్రతాప్, వరి కుప్పల వెంకన్న, ఎ హంసా రెడ్డి, మంద రవి వి, సైదక్క వి, గోపి, పి కాశీ, తదితరులు పాల్గొన్నారు.




## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత



**భువనగిరి, జూలై 16 (మనం న్యూస్):** భువనగిరి పట్టణంలోని అర్బన్ కాలనీ 1వ వార్డ్ లో నిరుపేద కుటుంబానికి చెందిన సిలువేరు వెంకటయ్య అనారోగ్యంతో బాధపడుతూ చనిపోవడం జరిగింది. వారి కుటుంబ సభ్యులకు పోలిశెట్టి ఫౌండేషన్ ద్వారా మాజీ కౌన్సిలర్, మాజీ జిల్లా గ్రంథాలయ డైరెక్టర్ పోలిశెట్టి అనిల్ కుమార్ మృతుని కుటుంబ సభ్యులకు 5000వేల రూపాయలు ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది. భవిష్యత్ లో వారి కుటుంబ సభ్యులకు అన్ని విధాలుగా అండగా ఉంటామని ధైర్యం చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమలో సిద్ది రాములు, నాగయ్య, ఏళ్లేష్, బిక్షపతి, నాగరాజు, మహేష్, శ్రీను, రమేష్, సంతోష్, సాయిలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పలువురి మృతదేహాలకు నివాళులు అర్పించిన వేదస్ శ్రీధర్



**నకిరేకల్, జులై 16,(మనం న్యూస్):** నకిరేకల్ పట్టణంలోని హైమ గార్డెన్స్ లో యం.డి ముజాఫర్ మృతి చెందగా వారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన కాంగ్రెసు పార్టీ రాష్ట్ర నాయకులు వేదస్ శ్రీధర్. అనంతరం చందుపట్ల గ్రామ మాజీ సర్పంచ్ పుట్ట సత్తయ్య మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారి భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కేతేపల్లి మండలం ఎంపీపీ పెరుమాళ్ళ శేఖర్,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు గుండా జలంధర్ రెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ గుణగంటి రాజు గౌడ్, రామన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు శరత్ చంద్ర,యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ముద్దం విజయ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొత్తపల్లి సైదులు,యూత్ కాంగ్రెస్ నాయకులు జ్యోతి బస్ , కొత్తపల్లి ఎల్లయ్య, పందుల నాగయ్య, కొత్తపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ ను గెలిపించాలి

**కాంగ్రెస్ మేనిఫెస్టోను ఇంటింటికి తీసుకెళ్లాలి**
**మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి**



**మిర్యాలగూడ జులై 16 (మనం న్యూస్):**
తెలంగాణ రాష్ట్రమిచ్చిన కాంగ్రెస్ పార్టీకి ప్రాంత ప్రజలు పట్టం కట్టాలని మిర్యాలగూడ నియోజకవర్గంలో లక్షఓట్ల మెజార్టీతో కాంగ్రెస్ను గెలిపించాలని మిర్యాలగూడ మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని ఎస్పీ కన్వెషన్ హాల్లో పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతల ఆత్మీయ ఐక్యవేదిక సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేయనున్న సంక్షేమ పథకాలు, ఇతర అభివృద్ధి పనులపై రూపొందించిన మేనిఫెస్టోను ఇంటింటికి తీసుకెళ్లాలని కోరారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీని మరోసారి గుర్తు చేసుకునేందుకు ఆమె చిత్రంతో కూడిన గోడ గడియారం నియోజకవర్గంలో పంపిణీ చేయనున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సైనికులుగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, వేములపల్లి ఎంపీపీ సునీత కృపయ్య, సీనియర్ కాంగ్రెస్ పార్టీ లీడర్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్మడబోయిన అర్జున్, చిలుకూరి బాలకృష్ణ, ఇతర లీడర్లు ఉన్నారు.

# సమాజ సేవ,విద్యాభివృద్దే లక్ష్యంగా ఆ.వో.ప.

**:28 మంది పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఆర్థిక సహాయం.**
**:ఘనంగా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ 18 వార్షికోత్సవ వేడుకలు.**




**కోదాడ,జులై 16మనం న్యూస్:**
సమాజ సేవ,విద్యాభివృద్దే లక్ష్యంగా ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ సేవలందిస్తుందని అసోసియేషన్ అధ్యక్షులు ఇమ్మడి రమేష్ స్పష్టం చేశారు. ఆదివారం స్థానిక గుడుగుంట్ల అప్పయ్య-సుబ్బమ్మ ఫంక్షన్ హాల్ నందు అసోసియేషన్ 18 వ వార్షికోత్సవ వేడుకల్లో రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇరుకుల్ల చెన్నకేశవరావు తో కలిసి పాల్గొని..మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్య పేద విద్యార్థిని విద్యార్థులకు అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, విద్యార్థినీ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని అందుకు తమ సహకారం అన్ని విధాలుగా ఉంటుందని తెలిపారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇరుకులకు చెన్నకేశవరావు,జోనల్ చైర్మన్ సముద్రాల అశోక్ మాట్లాడుతూ సమాజ సేవలో అసోసియేషన్ ముందుందని,మరిన్ని కార్యక్రమాలను రూపొందించి సమాజ సేవే లక్ష్యంగా ముందుకు కొనసాగుతామని తెలిపారు. అసోసియేషన్ 18 వ వార్షికోత్సవ వేడుకలు సందర్భంగా 28 మంది పేద ఆర్యవైశ్య విద్యార్థులకు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న చిన్నారులకు,ఆటల పోటీల్లో పాల్గొన్న మహిళలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కందిబండ వెంకటేశ్వరరావు,గౌరవఅధ్యక్షులు గోళ్ళ చంద్రయ్య,ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రాజశేఖర్,కోశాధికారి ఓరుగంటి శ్రీనివాసరావు,కాంతారావు,చక్కా కృష్ణ ప్రసాద్, రంగారావు,లోకేష్,వంగవేటి శ్రీనివాసరావు,గరినే శ్రీధర్, అనంత చక్రవర్తి,డాక్టర్ భరత్ చంద్ర పాల్గొన్నారు.

## రైతులకు భరోసా..!

**బీఆర్ఎస్ యూత్ టౌన్ వైస్ ప్రెసిడెంట్ దినేష్**



**మిర్యాలగూడ జులై 16 (మనం న్యూస్) :**రాష్ట్రంలోనే ప్రసిద్ధి చెందిన మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా నియామకమైన బైరం సంపత్, వైస్ ఛైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి సహా ఇతర పాలక వర్గ సభ్యులు ..ధాన్యం కొనుగోళ్లు, ఇతర మార్కెట్ అవసరాల వేళ రైతులకు భరోసా ఉండాలని బీఆర్ఎస్ యూత్ టౌన్ ఉపాధ్యక్షుడు యర్రమళ్ల దినేష్ అన్నారు. కమిటీ ఛైర్మన్, వైస్ ఛైర్మన్లను దినేష్ యువసేన ఆధ్వర్యంలో వంద బైక్ లతో ర్యాలీ నిర్వహించిన అనంతరం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగిస్తున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్రావు ఈ ప్రాంతంలో దిగుబడి అవుతున్న వరి ధాన్యం పూర్తిస్థాయిలో కొనుగోలు అయ్యే విధంగా ప్రత్యేక చర్యలు చేపట్టిన సంగతి తెలిసిందేనన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ లీడర్లు చార్లెస్,శ్యాంసుందర్ రెడ్డి, జీవన్ తదితరులున్నారు.

# బ్రాహ్మణవెల్లెంల గ్రామంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య

**చిట్యాల, జులై 16(మనం ):** నార్కట్ పల్లి మండలంలోని బ్రాహ్మణవెల్లెంల గ్రామంలో రూ. 1.20 కోట్లతో నిర్మించనున్న సిసి రోడ్లు, డ్రైనేజీలు మరియు పలు ఆత్మగౌరవ భవనాలకు శంకుస్థాపన చేసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, నల్గొండ జిల్లా పరిషత్ ఛైర్మన్ బండా నరేందర్ రెడ్డి.

ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ..రాజకీయ పునాదులు వేసిన బ్రాహ్మణవెల్లెంల గ్రామాన్ని మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలన్నదే నా లక్ష్యం..బ్రాహ్మణవెల్లెంల గ్రామంలో మట్టి రోడ్డు లేకుండా చేయాలన్నదే నా సంకల్పం. చిరుమర్తి లింగయ్య ఎప్పటికి మీ ఇంటి మనిషే. మీ ఇంటి బిడ్డగా మీ కష్టాల్లో, సుఖాల్లో ఎప్పటికీ నేను తోడుంటా. మీ అందరి ఆశీర్వాదమే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చింది. గొంతులో ప్రాణం ఉన్నంత వరకు ఎక్కడా చెడ్డ పేరు రాకుండా మన ఊరి గౌరవం పెరిగేలానే పనిచేస్తా..పుట్టిన ఊరు కన్నతల్లి లాంటిది అలాంటి ఊరి రుణం తీర్చుకోవాల్సిన భాధ్యత నాపై ఉన్నది. బ్రాహ్మణవెల్లెంల గ్రామాన్ని అన్నింటిలో అగ్రగామిగా నిలపాలన్నదే నా ఆరాటం..నేను పార్టీ మారకపోతే ఇంత అభివృద్ధి జరిగేదా అని ప్రశ్నించ్చారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటే అది కేసీఆర్ నాయకత్వంలోనే సాధ్యమని బిఆర్ఎస్ పార్టీలో చేరాను. సిఎం కేసీఆర్ గారి సహాయ సహకారాలు మనకు పుష్కలంగా ఉన్నాయి. ఉదయ సముద్రం ప్రాజెక్ట్ పూర్తి చెయ్యకపోతే వచ్చే ఎన్నికల్లో ఓట్లు అడగను అని చెప్పిన మాట ప్రకారమే ప్రాజెక్టులో నీళ్ళు పోయించా. పార్టీ మారిన కాబట్టే ఉదయ సముద్రం ప్రాజెక్ట్ పూర్తయింది, ఇంత అభివృద్ధి జరుగుతుంది. అడగకుండానే ఆత్మ గౌరవ భవనాలకు రూ. 1 కోటి రూపాయల నిధులు మంజూరు చేసాం. ఊరికి నలువైపులా బిటి రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తా. బ్రాహ్మణవెల్లెంల – మొగిలిదోరి వయా ఎలికట్టే, వెంబాయి బిటి రోడ్డు నిర్మాణానికి రూ. 5.30 కోట్లు మంజూరు చేశాం. బ్రాహ్మణవెల్లెంల– కాల్వలపల్లి బిటి రోడ్డు నిర్మాణానికి రూ. 1 కోట్లు మంజూరు చేశాం. సిసి రోడ్లు, డ్రైనేజీలు మరియు పలు మట్టిరోడ్ల నిర్మాణానికి రూ. 3.56 కోట్లు మంజూరు చేశాం.

పాఠశాలల మరమ్మతులకు మన ఊరు మన బడి ద్వారా రూ. 1.02 కోట్లు



మంజూరు చేశాం. ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్ నిర్మాణానికి రూ. 20 లక్షలు మంజూరు చేశాం. పద్మశాలి సంఘ భవనానికి 15 లక్షలు, యాదవ సంఘ భవనానికి 15 లక్షలు, గౌడ సంఘ భవనానికి 15 లక్షలు, ఎస్సి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 15 లక్షలు మంజూరు చేశాం. కొత్తగూడెంలో యాదవ సంఘ భవన నిర్మాణానికి 15 లక్షలు మంజూరు చేశాం. సీఎం కేసీఆర్ కి, బిఆర్ఎస్ ప్రభుత్వానికి మనమంతా అండగా ఉండాలి. మీ అందరి ఆశీర్వాదంతో మళ్ళీ ఎమ్మెల్యే అయి మన గ్రామానికి, ఈ నియోజవర్గానికి మరింత సేవ చేసే అదృష్టాన్ని కల్పించాలని కోరుతున్నాను. పాల్గొన్న జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, స్థానిక ఎంపిపి సూదిరెడ్డి మల్లికార్జున్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బైరెడ్డి కరుణాకర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ యానాల మాధవి అశోక్ రెడ్డి, ఎంపిటిసి చిరుమర్తి యాదయ్య, పలువురు ప్రజా ప్రతినిధులు, గ్రామ ప్రజలు.

## ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా ఉద్యమాన్ని ఉదృతం చేయాలి



**చండూర్– జులై 16( మనం న్యూస్ ):** గట్టుప్పల పుట్టపాక మధ్యలో నిర్మించ తలపెట్టిన కాంతి ఫార్మా కంపెనీ కి వ్యతిరేకంగా ఉద్యమం ఉధృతం చేయాలని ఫార్మా వ్యతిరేక అఖిలపక్ష పోరాట కమిటీ నిర్ణయించిందని కన్వీనర్ కర్నాటి మల్లేషం అన్నారు. ఆదివారం గట్టుప్పలలో జరిగిన అఖిలపక్ష సమావేశం కు ముఖ్య అతిథిగా హాజరైన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బొల్లా శివశంకర్ మాట్లాడుతూ పచ్చని పల్లెల్లో కాలుష్య కారకమైన ఫార్మా కంపెనీ నిర్మాణం ను అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. కాంతి ఫార్మా కంపెనీ అక్రమ అనుమతులు వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం ముచ్చర్ల లో ఫార్మా కంపెనీలకోసం స్థలాలు కేటాయించిందని ఈ కంపెనీ కూడా అక్కడ పెట్టుకోవాలని సూచించారు. ఫార్మా కంపెనీ కాలుష్యం వల్ల చేతి వృత్తులు దెబ్బతినడంతో పాటు ప్రజలు రోగాల బారినపడుతారని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్ ఇడం కైలాసం మాట్లాడుతూ కాంతి ఫార్మా కంపెనీ తనపై చేస్తున్న అసత్య ఆరోపణలపై పరువునష్టం కేసు వేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు,సీనియర్ జర్నలిస్టు భీమగాని మహేష్ గౌడ్, సీపీఎం నాయకులు చాపల మారయ్య,ఎండి రబ్బానీ,సిపిఐ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, రాపోలు సత్తయ్య కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామల యాదయ్య, భీమగాని మల్లేషం, నూర్ మహ్మద్,సుక్క కృష్ణ, రైతు బంధు అధ్యక్షుడు ఎం. సత్తయ్య,అమరేందర్, పెట్టుగాళ్ళ అంజయ్య,పాషఖాన్, కర్నాటి అబ్బయ్య, పెద్దగాని రాఘవేంద్ర, రమేష్, ఖమ్మం రాజశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ గ్రామస్థాయిలో బూతు, వార్డు ఇన్చార్జుల నియామకం

**భువనగిరి, జూలై 16 (మనం న్యూస్):** అనాజీపురం గ్రామంలో భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశానుసారం గ్రామ శాఖ అధ్యక్షులు బత్క అశోక్ ఆధ్వర్యంలో ఆదివారం బిఆర్ఎస్ పార్టీ అనాజీపురం ఇంఛార్జుల నియామకం జడల యశీల్ గౌడ్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ స్థాయిలో బూతు మరియు వార్డు ఇంచార్జ్ లను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాశీల్ గౌడ్ మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అత్యధి క మెజార్టీ వచ్చే విధానం గా పని చేయాలి అని కార్యవర్గ సభ్యులకు దిశ నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో అనాజీపురం బిఆర్ఎస్ నాయకులు బొల్లెపల్లి అరవింద్, నరసింహ, బొల్లెపల్లి మాణిక్యం, బిరప్ప, కడారి ఐలయ్య , ఎదునూరి రాములు, బొల్లెపల్లి మల్లయ్య , శ్రీరాం నర్సింహ, సురపంగా ఐలయ్య , రాచమల్ల సందీప్, మాకొల శివ, బత్కనవీన్, లింగ స్వామి , శ్రీరాం, శరత్, అశోక్, గుంజ బాబు, ఎండి నవాబ్, రాజారాం, ఎదునూరు రాములు, జనగామ స్వామి, కొత్తపల్లి శ్రీనివాస్ , కొత్తపల్లి సత్యనారాయణ, గడుగు శ్రీకాంత్, ఎదునూరి శివ , నరేష్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## మన ఊరు మన ఎమ్మెల్యే" కార్యక్రమం

**త్రిపురారం, జులై 16 మనం న్యూస్:** త్రిపురారం మండలం మన ఊరు మన ఎమ్మెల్యే" కార్యక్రమంలో భాగంగా త్రిపురారం మండలం లోని లచ్య తండ, పలుగు తాండ, బిస్యా తాండ, మీట్య తాండ, కుంకుడు చెట్టు తాండా గ్రామాలలో పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకొని గ్రామల అభివృద్ధికై పలు అభివృద్ధి పనులను లినాగార్జునసాగర్ శాసనసభ్యులు ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్, రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ ఇస్లావత్ రామచంద్రనాయక్లి అనంతరం మీట్య తండా గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ఆకర్షితులై నేడు కాంగ్రెస్ పార్టీని వీడి లిఎమ్మెల్యే నోముల భగత్ సమక్షంలోలి బీఆర్ఎస్ పార్టీలో చేరడం జరిగింది. వారిని గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన లిఎమ్మెల్యే నోముల భగత్. ఈ కార్యక్రమం లో జడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, మార్కెట్ కమిటీ చైర్మన్ మర్ల చంద్రారెడ్డి చైర్మన్ జైరామ్ నాయక్, మండల పార్టీ అధ్యక్షులు బహునూతల నరేందర్, మాజీ ఎంపీపీ ధూళిపాల రామచంద్రయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ కామెర్ల జానయ్య,జిల్లా దళిత బంధం డైరెక్టర్ మడుపు వెంకటేశ్వర్లు,మండల ప్రధాన కార్యదర్శి వెంకటా చారి,ఎస్సీ సెల్ అధ్యక్షులు అవిరెండ్ల సైదులు, మహిళ అధ్యక్షురాలు మాదా ధనలక్ష్మి, ఎస్టీ సెల్ అధ్యక్షులు చందు నాయక్,జంగిలి శ్రీనివాస్,బైరం కృష్ణ, ఎంపీటీసీ, సర్పంచులు, ఉప సర్పంచులు, వివిధ హోదాలో ఉన్న ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ శాఖ అధ్యక్షులు, కార్యదర్శులు, తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## పద్మశాలీల ఆధ్వర్యంలో వనభోజనాలు



**మహబూబాబాద్ తొర్రూర్,**

**జులై 16 (మనం న్యూస్):**

తొర్రూర్ పట్టణ కేంద్రంలో అన్నారం రోడ్ లో వనభోజనాలకు తరలి వెళ్లి సందడి చేశారు. తొర్రూర్ పట్టణానికి చెందిన పద్మశాలీలు ఆధ్వర్యంలో వనదేవతకి అందరూ కలిసి మొక్కులు చెల్లించుకున్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....వన భోజనాలు చేయడం ఆనాదిగా వస్తున్న ఆనవాతి అని అన్నారు. బంధుమిత్రులు, కుటుంబ సమేతంగా చెట్ల మధ్యలో కింద కూర్చొని విస్తర్ల పై భోజనాలు చేసి ఆనందంగా గడుపుతామన్నారు. ఆహ్లాదకరమైన వాతావరణంలో బంధుమిత్రులతో కుటుంబ సభ్యులతో కలిసి ఒక పిక్నిక్ లాగా వనభోజనాలకు వెళ్లి స్నేహంగా ప్రేమగా.. సమైక్యత భావంతో కార్యక్రమం జగుపుకుంటామని వారు తెలిపారు.

ఈ కార్యక్రమంలో పెండం రమేష్ బుధారపు శ్రీనివాస్ ,కందగట్ల సోమశేఖర్, కస్తూరి పులేందర్, బైరి లక్ష్మీనారాయణ, గడ్డం ఈశ్వర్, కూరపాటి సోమయ్య, కుసుమ సుదర్శన్ చిలకమ్రి రాందాస్ కూరపాటి శ్రీనాథ్ ,జగన్ ,పెండం ప్రేమ్ కుమార్ జంజిరాల రవీందర్ కొండ్లె ఉమేష్, చిలకమరి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## వాటర్ ఫిల్టర్ ను గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి :పీవీ శ్యామ్ సుందర్ రావు



**వలిగొండ, జూలై 16 (మనం న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రాష్ట్రం లోని అన్ని నియోజకవర్గాల్లో సద్ది వన భోజన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం భువనగిరి నియోజకవర్గంలోని వలిగొండ మండల పరిధిలో గల అరూరు గ్రామం సివెన్ రెడ్డి ఆగ్రో ఫామ్ లో 150 మంది కార్యకర్తలతో ఈ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం అనంతరం పీఆర్ ఫౌండేషన్ చైర్మన్, భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు పి వి శ్యామ్ సుందర్ రావు వలిగొండ మండలం గోపరాజు పల్లి గ్రామంలో పిఆర్ ఫౌండేషన్ సౌజన్యంతో మరియు తన సొంత నిధులతో వాటర్ ప్లాంట్ ను ఊరి ప్రజల కోరిక మేరకు బహుకరించి ప్రారంభోత్సవం చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పేదప్రజలు వాటర్ ఫిల్టర్ ను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. పేదప్రజలు త్రాగునీరు కొనుక్కోవలిసి వస్తుందని, పేదప్రజలకు తాగునీటి కష్టాలు తీర్చాలని గ్రామంలో ఫిల్టర్ ఏర్పాటుచేసినట్లు ఆయన తెలిపారు. అనంతరం గ్రామ ప్రజలకు మంచినీటి క్యాన్లు పంపిణి చేశారు. ప్రజలు దానిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు కార్యకర్తలు పివీ శ్యాంసుందర్రావుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు సి ఎన్ రెడ్డి, దాసరి మల్లేశం, పార్లమెంట్ కన్వీనర్ బంధారపు లింగస్వామి, నకిరేకంటి మొగులయ్య, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ ,జిల్లా ఉపాధ్యక్షులు దంతూరి సత్తయ్య, చందా మహేందర్ గుప్తా, జిల్లా సెక్రెటరీ రామ కృష్ణ, నరేష్ నాయక్, బీజేవైఎం జిల్లా అద్యక్షులు ఏలూరు శ్యామ్, ఎండి మహమూద్, వలిగొండ మండల అధ్యక్షులు నాగెల్లి సుధాకర్, కనతాల అశోక్ రెడ్డి, రాచకొండ కృష్ణ, బచ్చు శ్రీనివాస్, అనిల్ కుమార్, డోగి పర్తి సంతోష్ , వెలిమినేటి వెంకటేష్ , పిట్టల రాజు, యాస ఆయిల్ రెడ్డి, రుద్రపల్లి మత్యగిరి తదితరులు పాల్గొన్నారు.



# విద్యాభివృద్ధి తోనే అభివృద్ధి సాధ్యం..ఎం.ఎల్.ఏ కంచర్ల భూపాల్ రెడ్డి




**నల్గొండ– జులై 16 (మనం ప్రతినిధి ) :** ఈ నెల 30వ తేదీ ఆదివారం మధ్యాహ్నం 2 గంటల నుండిన నిర్వహించ తలపెట్టిన విద్యా మహోత్సవం 2023 కార్యక్రమంలో భాగంగా స్థానిక శాసన సభ్యులు శ్రీ కంచర్ల భూపాల్ రెడ్డి గారు గోడ పత్రికను వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన నాటి నుండి ప్రభుత్వం విద్యా, వైద్య రంగాల అభివృద్ధికి ఎంతో కృషిచేస్తుందని,విద్యార్థులకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తూ,అభినందింస్తోందని, అందులో భాగంగా నల్లగొండ నియోజకవర్గ లోని మూడు మండలాలలో ప్రభుత్వ,ప్రైవేట్ పాఠశాలలలో పదవతరగతి పబ్లిక్ పరీక్షలలో ఉన్నత గ్రేడు సాధించి ,పాఠశాలలో ప్రదములుగా నిలిచిన విద్యార్థులకు ప్రతిభ పురస్కారంతో సన్మానించే కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. గాంధీ జ్ఞాన్ ప్రతిస్థాన్, గాంధీ గ్లోబల్ ఫామిలీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ యనాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యా మహెూత్సవం నిర్వహణలో గాంధీ సంస్థలను భాగస్వాములు చేసినందుకు ఎం.ఎల్.ఏ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ నల్గొండ నియోజకవర్గం లోని 95ప్రభుత్వ,ప్రైవేటు ఉన్నత పాఠశాలలో విశిష్టగ్రేడు సాధించిన 172మంది విద్యార్థులకు ప్రతిభా పురస్కారం,ఉన్నత ఫలితాల కై కృషిచేసిన 95 మంది ప్రాధానోపాధ్యాయులకు ఆత్మీయ పురస్కారం అంతేగాకుండా నీట్,జెఈఈ ప్రవేశ పరీక్షలలో ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థుల అభినందించ నున్నట్లు తెలిపారు, ముఖంగా ప్రభుత్వ పాఠశాలల్లో 10జి.పి.ఏ సాధించి విద్యార్థులందరికి 10 వేల రూపాయల నగదు పారితోషకం అందించనున్నట్లు తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమములో నల్గొండ మున్సిపల్ చైర్మన్ మందిడి సైదిరెడ్డి, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు సుంకరి భిక్షం గౌడ్,జాన్ రెడ్డి,శంకరయ్య గౌడ్,కౌన్సిలర్లు అభిమన్యు శ్రీనివాస్,రావుల శ్రీనివాస్ రెడ్డి.గాంధీ సంస్థల రాష్ట్ర కన్వీనర్లు గిరిధర్ గౌడ్ పోట్లపల్లి.,బొమ్మపాల గిరిబాబు,ముక్కాముల నర్సింహా యాదవ్, ఎం.నాగమణి,జిల్లా ప్రతినిధులు ఆజీజ్.జ్యోతివెంకట్రెడ్డి, దాసరివెంకన్న,కుంభం అంజయ్య,ఎం.అరుణ,చంద్రశేఖర్,కోట్ల సైదులు,వై రాధిక,గుర్రం లింగారెడ్డి,గొర్రె వెంకట్ రెడ్డి,ఏస్ రవిబదేర్ రెడ్డి,గంజి అశోక్. మరియు వివిధ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఫార్మా కంపెనీకి వ్యతిరేకంగా రిలే నిరాహార దీక్ష

**మునుగోడు జూలై 16 (మనం న్యూస్)** :మండల పరిధిలోనీ కిష్టాపురం గ్రామంలో అఖిలపక్షా నాయకుల ఆధ్వర్యంలో చేపట్టిన ఫార్మా కంపెనీ నిరాహార దీక్ష 87వ రోజుకు చేరుకున్నది ఫార్మా కంపెనీ మూసివేసే వరకు నిరహార దీక్ష చేపడతామని ఈ కార్యక్రమంలో ఫార్మ వ్యతిరేక కమిటీ అధ్యక్షులు ఎంపీటీసీ భీమనపల్లి సైదులు గ్రామ గౌరవ సలహాదారు పోగుల సుధాకర్ రెడ్డి గ్రామ కమిటీ నందిపాటి వెంకన్న గ్రామ కమిటీ ఉపాధ్యక్షులు సింగనేని శ్యాంసుందర్ వార్డ్ మెంబర్ పంతంగి రవి, వీరేష్, రాఘవులు, బిక్షం, తదితరులు పాల్గొన్నారు



# గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు...

**వేములపల్లి జూలై 16 ( మనం న్యూస్ ):** గ్రామపంచాయతీ కార్మికులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ11 రోజులుగా నిరవధిక సమ్మె చేస్తున్నప్పటికీ ప్రభుత్వము స్పందించకపోవడం బాధాకరమని జేఏసీ మండల అధ్యక్షుడు పాల్వాయి సైదులు అన్నారు.ఆదివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట చేపట్టిన నిరవధిక సమ్మెలో ఆయన మాట్లాడారు. జీవో నెంబర్ 51 ని సవరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం 19,500 చొప్పున చెల్లించాలని కారోబార్, బిల్ కలెక్టర్ లని సహా కార్యదర్శిగా నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన సిబ్బంది కుటుంబంలోని వారికి ఉద్యోగం కల్పించాలని, ప్రతి కార్మికునికి పిఎఫ్, ఈ ఎస్ ఐ, బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వము తక్షణమే స్పందించి తమ సమస్యలను పరిష్కరించి సమ్మె విరమించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో ఎల్గాపల్లి నరసయ్య, ఎలమంద చారి,తక్కెళ్ళపల్లి ప్రసాద్, కరుణాకర్, శాంతి కుమార్, ఎస్ కే పాషా,శీను,లింగయ్య, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.




## పది వేల ఆర్థిక సహాయం అందజేసిన నారబోయిన



**మునుగోడు జూలై 16 (మనం న్యూస్):** చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగోజిగూడెం గ్రామానికి చెందిన జక్కల లక్ష్మణ్ యాదవ్ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నారబోయిన రవి ముదిరాజ్ ఆదివారం జరిగిన దశదినకర్మకు హాజరై మృతిని చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబ ఆర్థిక పరిస్థితుల రీత్యా 10 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు సతీష్, నరసింహ, జెట్టి వెంకటేష్, రఘు, సాయి, మల్లేష్, ఐలయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో నూల శివప్రసాద్ మృతి

**– నివాళులర్పించిన నల్గొండ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి**



**నల్గొండ– జిల్లా 16 (మనం న్యూస్ ):** గుండెపోటుతో మరణించిన పానగల్ ఛాయా సోమేశ్వరాలయం ధర్మకర్త నూల శివప్రసాద్ భౌతిక దేహాన్నినల్లగొండ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి గారు సందర్శించి నివాళులర్పించారు. చిన్నవయసులోనే శివైక్యం చెందటంతనను తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని.. కుటుంబ సభ్యులను ఓదారుస్తూ మనోధైర్యంతో ఉండాలని...తమ ప్రగాఢ సానుభూతిని తెలియచేసారు .వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చీర పంకజ్ యాదవ్ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అభిమన్యు శ్రీనివాస్ కౌన్సిలర్ పున్న గణేష్, సందినేని జనార్ధన్ రావు, రావుల శ్రీనివాసరెడ్డి ముత్తినేని శ్యాంసుందర్ రొట్టెల రమేష్ కందుల లక్ష్మయ్య తదితరులు వెంట ఉన్నారు,

## 18న జరిగే నాయీ బ్రాహ్మణ సేవా సంఘం మండల కమిటీ సమావేశాన్ని విజయవంతం చేయాలి.



**చిట్యాల, జులై 16(మనం న్యూస్):** నాయీబ్రాహ్మణ సేవా సంఘం చిట్యాల మండల సమావేశం తేదీ: 18-07-2023 మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు చిట్యాల స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో మండల అధ్యక్షులు అంశాల శ్రవణ్ కుమార్ అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నాయీ బ్రాహ్మణ సేవా సంఘం జిల్లా అధ్యక్షులు నేలపట్ల రమేష్ విచ్చేయుచున్నారు. కావున ఇట్టి మండల సమావేశానికి మండల పదాధికారులు, చిట్యాల పట్టణ మరియు మండల అన్ని గ్రామాల నుండి గ్రామ శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు అందరూ సమయానికి హాజరై విజయవంతం చేయాలని మనవి.గడ్డం గోవర్ధన్, చిట్యాల మండల నాయీబ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి తెలియ జేశారు.